


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 306 ఎడిటర్: కె.యువరాజ్ ఆదివారం 16-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

# విధ్వంసం నుంచి వికాసం వైపు..

**- కృష్ణా, గోదావరి జలాలపై రాజీ ప్రసక్తే లేదు - మండల స్థాయిలో సమస్యల పరిష్కారానికి రేపట్నుంచి అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో - 'ప్రజావాణి'.. పంద్రాగస్టు వేడుకల్లో సీఎం రేవంత్**




**హైదరాబాద్, ఆగస్టు 15 (వన్‌నేషన్):** తెలంగాణను గత పదేళ్ల విధ్వంస పాలన నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దెబ్బతిన్న వ్యవస్థలన్నింటినీ.. తాము అధికారంలోకి వచ్చిన 32 నెలల్లో ఒక్కొక్కటిగా గాడిలో పెట్టామని, సంక్షేమాన్ని విస్తరించి.. అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించామని ఆయన పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, విద్య, వైద్యం, ఉద్యోగాలు, మౌలి క వసతులు, పరిశ్రమలు, పెట్టుబడులు, ఐటీ రంగాలపై తమ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని.. ఈ పునాదులపైనే 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. శనివారం గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొని, జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సంక్షేమాన్ని ఖర్చు చేసిన రూపాయలతో లెక్కించే విధానం తమ ప్రభుత్వానికి లేదని.. పేదల జీవితాల్లో ఆనందం నింపాలన్న తపన, వారికి ఆరోగ్యకరమైన జీవితం, ఆత్మగౌరవంతో కూడిన జీవన విధానాన్ని అందించాలన్న సంకల్పంతో పథకాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. 2025-26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే రాష్ట్ర తలసరి ఆదాయం దాదాపు 91 శాతం అధికంగా ఉందని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలాన్ని చాటుతోందన్నారు. అలాగే.. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న నమ్మకంతో వ్యవసాయం, రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. 32 నెలల్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.7 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా సాధించే విషయంలో రాజీపడబోమని స్పష్టం చేశారు. తుమ్మిడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకూ సాగునీరు అందిస్తామన్నారు. అలాగే.. తెలంగాణలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా 1.68 లక్షల మంది ఆడబిడ్డలకు సహాయం అందించేందుకు రూ.4,709 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. స్వయం సహాయక సంఘాల

4లో




## సుకీర్తి హాస్పిటల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**నాగోల్, ఆగస్టు 15 (వన్‌నేషన్):** నాగోల్‌లోని సుకీర్తి హాస్పిటల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. జయ చంద్ర యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా. రాము మరియు , రమేష్ పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత మరియు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సుకీర్తి హాస్పిటల్‌లో దేశభక్తి, ఐక్యత మరియు సేవాభావంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

## వికాసం.. వైభవం

**- తొలి సంతకం నుంచే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు అంకితం - అమరావతి పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా 80వస్వాతంత్ర్య దినోత్సవం**



**అమరావతి, ఆగస్టు 15 (వన్‌నేషన్):** ఆంధ్రప్రదేశ్‌ను విధ్వంసం నుంచి వికాసానికి, వికాసం నుంచి వైభవం వైపు నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్రం పయనిస్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర సాధన సంకల్పాన్ని 5.5 కోట్ల మంది ఆంధ్రులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం అమరావతిలోని పరేడ్‌గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగిన 80వ స్వాతంత్ర్యదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మువ్వన్నెల జెండాను సీఎం ఎగురవేశారు. అనంతరం పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అక్కడ ఏర్పాటుచేసిన వేదిక నుంచి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం అంత తేలికగా, ఒక్కరోజులో, ఒక్కరి పోరాటంతో రాలేదని; దశాబ్దాల కృషి, ఎందరో మహనీయుల బలిదానం, అమరవీరుల ప్రాణత్యాగంతో సాకారమైందన్నారు. 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని నంబర్ 1గా చేసే లక్ష్యంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. హక్కులను, గౌరవాన్ని ఇచ్చిన దేశానికి మనమేం చేయగలమనేది ప్రతి ఒక్కరం ఆలోచించాలని కోరారు. అనుకున్న లక్ష్యం సాధించడానికి వచ్చే 20 ఏళ్లు అనునిత్యం పనిచేస్తామని సంకల్పం తీసుకోవాలన్నారు.



# మన ఆలోచన సాధన సమితి కేంద్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవం



హైదరాబాద్, ఆగస్టు 15 (వన్‌నేషన్): మన ఆలోచన సాధన సమితి కేంద్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు గారు హాజరై జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ, పెద్దవూర బ్రహ్మయ్య, కొంపోజ్ నరహరి చారి, దువ్వాల శ్రీకాంత్,.మారోజు రాజు, పూస రవి, సైదులు, యాదగిరి,రాధాకృష్ణ చారి, కొంపోజు జంగా చారి, వడ్డే నవీన్ చిన్నారులు పాల్గొన్నారు.

# సరూర్ నగర్ ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహం విద్యార్థుల సమక్షంలో జాతీయ జెండాను ఎగరవేసిన వార్డెన్ రఘుమారెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 15 (వన్‌నేషన్): ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహం సరూర్ నగర్లో 80వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపిస్తూ స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. తదనంతరం వార్డెన్ రఘుమారెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా విద్యార్థులు, యువత దేశ భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషించాలని,దేశభక్తి, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, విద్యార్థుల ప్రదర్శనలు నిర్వహించి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రినాక మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవం



హైదరాబాద్, ఆగస్టు 15 (వన్‌నేషన్): 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఛత్రినాక మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ త్రివర్ణ పతాకం ఎగురవేసిన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమయయోధుల స్ఫూర్తితో దేశ అభివృద్ధికే, సమైక్యతకు ప్రతిఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బి.నితిన్ చారి, సర్వేగ్న, బి.వెంకటేష్ చారి, ముకేష్, ప్రణీత్, నిక్షిత్, మోక్షిత్, సుశాంత్ మరియు స్థానిక చిన్నారులు.

# బ్లూమింగ్ బడ్స్ ది స్కూల్‌లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, ఆగస్టు 15 (వన్‌నేషన్): హైదరాబాద్ అత్తాపూర్‌లోని బ్లూమింగ్ బడ్స్ ది స్కూల్‌లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా, దేశభక్తి వాతావరణంలో విద్యార్థులు ప్రత్యేకంగా తిరంగా ర్యాలీ ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా శ్రీ సరస్వతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఠాకూర్ రామ్ సింగ్ గారు, స్కూల్ ప్రిన్సిపాల్ ఉమేష్ సింగ్ గారు అధ్యాపకులు, ఇన్‌ఛార్జ్‌లతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జనగణమన గీతంతో పాటు విద్యార్థులు దేశాభక్తుల వేశాధారణ వేసి గీతాలు ఆలపించడం మరియు దేశ భక్తి గీతాల పై నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు.

# నీరుడి శ్రీరాములు ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



బాలాపూం, ఆగస్టు 15 (వన్‌నేషన్): జిహెచ్ఎంసి 62వ డివిజన్ బాలాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరుడి శ్రీరాములు ఆధ్వర్యంలో చేసిన 80వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్ మహేశ్వరి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, గిరుకటి కృష్ణంరాజు గౌడ్, మేకల సంజీవ, గొరిగే శ్రీశైలం, తుళ్ల నరహరి గౌడ్, పగడాల ఉమేష్, నెల్లూరీ సుధాకర్, బోనగిరి శీను, కొండల్, సగ్రెడ్డి మహిపాల్ రెడ్డి, ఎర్ర బాల మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

## గిన్నిస్ రికార్డు సాధించిన సుప్రీత ఘన సన్మానం



మేడిపల్లి /ఆగష్టు 15 / వన్ నేషన్ : మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించ బడ్డాయి. బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో మాజీ జెడ్పీటీసీ, పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి.

### జాతీయ పతాకావిష్కరణ

ఈ వేడుకల్లో భాగంగా మంద సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల కు ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం బోడుప్ప ల్ అంబేద్కర్ సర్కిల్, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లోనూ ఆయన పాల్గొన్నారు.గిన్నిస్ రికార్డు సాధించిన సుప్రీతకు అభినందనలు టెలిఫోన్ కాలనీకి చెందిన సుప్రీత అనే యువతి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఆమె ఏకంగా 12 కిలోమీటర్ల పొడవున ఉలెన్ (ఊలు)తో జాతీయ పతాకాన్ని తయారు చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో దేశం గర్వించ దగ్గ ఘనత సాధించిన సుప్రీతను మంద సంజీవ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానించారు.నాయకుల ఆకాంక్షలు ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లా డుతూ.. స్వాతంత్ర్యం సిద్ధిం చి దశాబ్దాలు గడుస్తున్న ప్పటికీ, దేశంలో ఇంకా కూడు, గూడు లేని నిరుపే దలు కొందరైనా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అందరికీ సమా న హక్కులు కల్పించినప్ప టికీ, కొన్ని వర్గాల ప్రజలు అభివృద్ధిలో ఇంకా వెనుక బడిపోతున్నారని పేర్కొన్నా రు.రాజకీయ,విద్య, వ్యాపా ర రంగాలలో అవినీతి పెరు గుతోందని, దీనిని అరికట్ట డానికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు చట్టాలను మరింత కఠినంగా అమలు చేయాల్సి న అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, కోఆప్ష న్ సభ్యులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రాపో లు ఉపేందర్, ప్రధాన కార్య దర్శి చంటి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారులు, వివిధ డివిజన్ల అధ్యక్ష, కార్య దర్శులు మరియు యూత్ నాయకులు తది తరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర వేడుకలు



హైదరాబాద్, ఆగస్టు 15 (వన్‌నేషన్): స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆవరణలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్. విజయ కుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ. రాజేష్ ,జాయింట్ సెక్రెటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాబురావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల సత్తిబాబు, వనం నాగరాజు, శిగ శంకర్ గౌడ్, ఎన్. ఉమాదేవి , రచన ముడింబి, అమిత్ బట్టు,సీనియర్ జర్నలిస్టులు, చిన్నపత్రికల సంఘం నేతలు యూసుఫ్ బాబు, అగస్టీన్, గొల్ల రమేష్ ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. స్వతంత్ర సాధన కోసం పోరాటం చేసిన త్యాగధనుల సేవలను ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ పాలకమండలి గుర్తు చేసింది. జాతీయ నేతల స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయకుమార్ రెడ్డి, రమేష్ వరికుప్పల అన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్ ఇండియా తొలిసారిగా హైదరాబాదులో మీడియా స్వేచ్ఛ- జర్నలిస్టుల రక్షణపై ఈనెల 22, 23వ తేదీల్లో భారీ కాన్ క్లేవ్ నిర్వహించ నున్నట్టు విజయకుమార్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించా రు. దేశంలోని ప్రెస్ క్లబ్ ల నేతలు ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో పాల్గొంటారని విజయకుమార్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ రెండు రోజుల జాతీయ సదస్సును విజయవంతం చేయడానికి సన్నాహాలు ప్రారంభించినట్లు వివరించారు.

# ప్రశాంతి విద్యానికేతన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




హైదరాబాద్, ఆగస్టు 15 (వన్‌నేషన్): వనస్థలిపురంలోని ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కోడిదెల చంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికులను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం, స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు వారు చేసిన త్యాగాలను ప్రసంగాల రూపంలో వివరించారు. విద్యార్థుల ప్రసంగాలు, దేశభక్తి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడిదెల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. పోటీ పరీక్షలు, ఇతర పరీక్షల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులు ఎదగాలని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే. పార్వతి, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఆర్. శంకర్‌రెడ్డి, సబితారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బాణాల ప్రవీణ్ కుమార్

**మహేశ్వరం, ఆగస్టు 15 (వన్ నేషన్):** న్యూస్: దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని రాష్ట్ర బీజేపీ నాయకులు బాణాల ప్రవీణ్ కుమార్ అన్నారు. యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్స్ కాలనీ, భగత్‌సింగ్ నగర్ చౌరస్తాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు జంగయ్య ముదిరాజ్, బసవగోని గిరి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్స్ కాలనీ సౌత్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలకు బాణాల ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, మత్తు పదార్థాలు మరియు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ



విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని సూచించారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు జంగయ్య, సిద్ధు ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, సుదర్శన్ గౌడ్, యువ నాయకులు శ్యామ్, ప్రేమ్, విజయ్, రాకేష్, బాబా తదితరులు పాల్గొన్నారు

# నాగోల్‌లో తెలంగాణ మహిళా జన సమితి కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ

**నాగోల్; ఆగస్టు,15 (వన్ నేషన్):** నాగోల్‌లోని తెలంగాణ మహిళా జన సమితి కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. తెలంగాణ మహిళా జన సమితి నాయకురాలు పుష్పనీలా గౌడ్, మాట్లాడుతూ.. భారతీయులందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వించదగిన రోజని అన్నారు. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి భారత్ విముక్తి పొందిందని, స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ తదితర మహనీయులతో పాటు ఎందరో పోరాటాలు చేసి త్యాగాలు చేశారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం దేశాన్ని కాపాడే బాధ్యతను ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తుందని



అన్నారు. ఈ కార్యక్రమంలో మమత నగర్ ప్రెసిడెంట్ శ్రీధర్, నాగోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు గౌరీ, కంబాలపల్లి శ్రీనివాస్ యాదవ్, రుక్మిణి మంజుల శైలజ, ఉషా, మహేష్, మహేష్ గోపాల్, నవీన్ కుమార్ గౌడ్, నందు నాయక్, మమత, మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హైదరాబాద్, ఆగస్టు 15 (వన్‌నేషన్): కాచిగూడ డివిజన్ కుబ్దిగూడ లో 8వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శ్యామ్ రావు చారి, ఉమాకాంత్ యాదవ్, రాజశేఖర్ మురళి, రహీం, జమేల్, వసంత్, సందీప్, శ్రీనివాస్, వెంకటేష్

## నాగార్జున స్కూల్ డ్రైవర్ నిర్లక్ష్యంతో చిన్నారి మృతి

**రామన్నపేట ఆగస్టు 15 (వన్ నేషన్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాల నగరం గ్రామానికి చెందిన ఈర్లపల్లి మురళి ఏలేశ్వరి ఇద్దరు కూతుర్లు చిన్న కుమార్తె తార మూడున్నర సంవత్సరాలు, ఇంద్రపాల



నగరంలో ఎస్సీ కాలనీ వద్ద రామన్నపేట మండలంలోని నాగార్జున ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ నిర్లక్ష్యంతో రెండవ కూతురు తార స్కూల్ బస్సు చక్రాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. చిన్నారి బస్సు దిగకే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని. కుటుంబ సభ్యులు కోరారు పాప మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. రామన్నపేట ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. బస్సును సీజ్ చేసి, డ్రైవర్ వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు.



హైదరాబాద్, ఆగస్టు 15 (వన్‌నేషన్): తెలంగాణ రాష్ట్రా ప్రభు త్వం గణతంత్ర దినోత్సవం అమరవీరుల భవనం 80 వ జెండా పండుగ ఘనంగా నిర్వహించారు కె కె కమిటీ ఆధారియంలో నిర్వహించారు కె కె కమిటీ సభ్యులు చెర్మన కె శేషారావు, కెశెవరావు కొదండరాం రాములు నాయక్ శోభ నరెడి తెలంగాణ ఉద్యమ కారులు పాల్గొన్నారు

# భాష్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఎమ్మిగనూరు ఆగస్టు 15 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** ఎమ్మిగనూరు భాష్యం పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాయలసీమ వన్ జెడ్ఈఓ శ్రీమతి కవిత గారు మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులని ప్రతి విద్యార్థిలో దేశభక్తి ,దేశ సేవ, దేశం పట్ల గౌరవం, విధేయత, అంకితభావం, ప్రతి పౌరులలో ఉండాలని మనమంతా ఐక్యమత్యంతో ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఇందులో విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు మరియు పిరమిడ్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జెడ్ ఈవో శ్రీమతి కవిత గారు, ప్రిన్సిపల్ నాగరాజ్ సార్ గారు, జెడ్ సి ఓ అనురాధ గారు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.

# తాడిపత్రిలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన ఏపీ హెచ్ ఎస్ జి స్టేట్ సెక్రటరీ బాణా నాగేశ్వర్ రెడ్డి , రెడ్డి సంఘం అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్, రిటైర్డ్ హెడ్ మాస్టర్



**తాడిపత్రి, ఆగస్టు 15 (వన్ నేషన్):** అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని ఆర్టీసీ దగ్గర అనంతపురం, కడప, కర్నూలు, జిల్లాలను కలిపే కూడలి సర్కిల్ లో స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం వద్ద 80 వ స్వతంత్ర దినోత్సవం జాతీయ జెండాను ఎగరవేసే జాతీయ గీతం పాడి, అనంతరం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన స్వీటు ప్యాకెట్లను అందజేసిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ స్టేట్ సెక్రటరీ బాణా నాగేశ్వర్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు పిచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్ రంగనాథ్ రెడ్డి, రిటైర్డ్ హెడ్ మాస్టర్ బాల నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి,మరియు రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రైజింగ్ స్టార్ నారా లోకేష్






" ఫార్చ్యూన్ ఇండియా" అనే జాతీయ ఆంగ్ల పత్రిక ఇచ్చిన" ఆంధ్ర రైజింగ్ స్టార్" అనే గుర్తింపు యువ నాయకుడు ఆంధ్ర ప్రజల ఆశాకిరణం విద్య శాఖ మంత్రి నారా లోకేష్ రాజ కీయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలు రాయిగా భావించవచ్చు. ప్రభుత్వ నిర్ణయాలను క్షేత్ర స్థాయిలో ఫలితాలుగా మార్చడం, పెట్టుబడుల ప్రకటనలు వాస్తవ పరిశ్రమలుగా మారి యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ, ముందుకు సాగుతున్న లోకేష్ కు లభించిన రైజింగ్ స్టార్ ఓ గౌరవంగా భావించాలి. రాజకీయాల్లో వారసత్వం అనేది ఒక మెట్టు మాత్రమే. కానీ ఆ మెట్టుపై నిలబడి గమ్యాన్నిచేరుకోవడానికి కావాల్సిన శ్రమ, పట్టుదల ఉంటేనే చరిత్ర గుర్తిస్తుంది. అనతి కాలంలోనే రాజకీయంగా తనకంటూ ఒక గుర్తింపు సాధించిన నాయకులు బహుఅరుదుగా కనిపిస్తారు. అయితే రాష్ట్ర ఐటి, మానవవనరుల శాఖ మంత్రి, తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఆ కోవకే చెందుతారు. ఇదే విషయాన్ని ప్రముఖ ఇంగ్లీషు పత్రిక "ఫార్చ్యూన్ ఇండియా" తన ఆగస్టు సంచికలో స్పష్టంచేసింది. "ఆంధ్రాస్ రైజింగ్ స్టార్ హా నారా లోకేష్ "అంటూ మంత్రి ,యువనేత నారా లోకేష్ ను ప్రశంసిస్తూ ప్రచురించిన కథనం తెలుగు ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నారు. 40 అండర్ 40 విభాగంలో లోకేష్ ను ఎపి భవిష్యత్ రాజకీయాల్లో కీలకనాయకుడిగా పేర్కొనడాన్ని చూస్తే ఆయనను తెలుగు ప్రజల ఆశాకిరణంగా అభివర్ణించవచ్చు. అంతర్జాతీయ ఆంగ్ల పత్రిక గుర్తించే స్థాయికి ఒక నాయకుడుగా ఎదగడమంటే ఆషామాషి కాదు. 2019 కి ముందు నారాలోకేష్ ను కేవలం ఒక ముఖ్యమంత్రి కుమారుడిగా రాజకీయపరిపక్వత లేని నాయకుడంటూ ప్రచారం చేసిన వైసీపి పార్టీలకు ఫార్చ్యూన్ పత్రిక ప్రచురించిన కథనమే ఒక చెంపపెట్టు లాంటిది. యువగళం నాయకుడిగానే కాకుండా మంత్రి పనితీరుతో ఇప్పుడు ఒక రాజకీయ నాయకుడి ఇమేజ్ కు లోకేష్ పరిమితం కాలేదు. రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త "టెక్నో -పొలిటికల్ శకానికి ఆయన దారులు వేశారనే చెప్పాలి. అందుకే ఫార్చ్యూన్ ఇండియా ఆంగ్లపత్రిక నారా లోకేష్ ను ఆగస్టు 2026 సంచికలో ఆంధ్రప్రదేశ్ రైజింగ్ స్టార్ (ఉధ్భవిస్తున్న తార) అభివర్ణించిదనడంలో సందేహం లేదు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత నారా లోకేష్ చేపడుతున్న విధి విధానాలు తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రంలో నూతన శకానికి నాంది పలుకుతున్నాయని ఆసంచికలో ప్రశంసిచడం ప్రధాన అంశంగా చెప్పవచ్చు.. ఐటి, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన క్షణం నుంచి నారా లోకేష్ రాష్ట్రాన్ని పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నారు. విశాఖపట్నంలో గూగుల్ ప్రాజెక్టు ఎ.పి సాంకేతిక విప్లవానికి ఒక మైలు రాయిగా నిలిచింది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ , పునరుత్పాదక ఇంధనం, ఆటోమోటివ్ రంగాల్లో విదేశీ, స్వదేశీ దిగ్గజ సంస్థల నుంచి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన ప్రత్యేక వ్యూహాలను అమలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 ఇండస్ట్రీయల్ క్లస్టర్లను అభివృద్ధి చేస్తూ పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నారని ఫార్చ్యూన్ ఇండియా కథనం ప్రస్తుతించింది. లోకేష్ కేవలం పాతతరం రాజకీయ నాయకులకు మాత్రమే పరిమితం కాకుండా నేటి "జెన్ -జీ" యువతతో నిరంతరం మమేకమవుతున్నారు. వారసత్వం దాటి సొంత ముద్ర దిశగా అడుగులు వేస్తూ పరిణితి చెందిన టెక్నో పొలిటిషియన్ నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఆశిద్దాం.

**వాసంశెట్టి సుభాష్**
**కార్మికశాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

## ఆదర్శప్రాయులు లాల్ జాన్ భాష 13వ వర్ధంతికి ఘన నివాళులు




**గుంటూరు, ఆగస్టు 15 (వన్ నేషన్):** లాల్ జాన్ భాష 13 వర్ధంతి సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఆయన వర్ధంతికి ఆయన చిత్రపటానికి పూలమాలు లేసి ఘన నివాళులు అర్పించడమైనది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆయన క్రింది స్థాయి నుంచి అంచలంచలాగా రాజకీయాలలో కీలకపాత్ర పోషించి తనదైన స్థానాన్ని అందిపుచ్చుకున్నారని ఆయన నిబద్ధతతో పనిచేయటం వలన ఆయన వద్దకు పదవులు వచ్చాయని ఆయన ఎందరుకు ఆదర్శప్రాయులని లాల్ జాన్ బాషా లేని లోటు ఎవరు పూర్చలేనిదని అన్నారు. తొలిసారిగా ఎంపీగా పోటీ చేసి సీనియర్ నేత ఎన్జీ రంగా పై విజయం సాధించి చరిత్ర పుటలలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు అబ్దుల్ సలీం బీసీ విభాగం అధ్యక్షులు బుజ్జి మాజీ కార్పొరేటర్ శిష్టి బీసీ నాయకురాలు కానూరి నాగేశ్వరి అనేకమంది ప్రముఖులు పాల్గొని నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## మేడిపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**మేడిపల్లి /ఆగష్టు 15 /వన్ నేషన్ :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్, మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకో వాలని పిలుపు నిచ్చారు. జాతి సమైక్యత ను కాపాడుతూ, దేశ సర్వ ముఖి అభివృద్ధి కోసం యువత మరియు ప్రజలందరూ తమ వంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, రమేష్, బలరాం, జయంద ర్, కుమార్, వేణుగోపాల్ రెడ్డి, సోమయ్య, శ్రవణ్, శరత్, కపిల్, భరత్, సుధాకర్, అమీర్, యేసు, ఎన్.ఎన్.కె. దుర్గా, పరమేశ్వరి, శ్రీలత తదితరులతో పాటు పలువురు యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాల మధ్య ఈ వేడుకలు దిగ్విజయంగా ముగిశాయి.

## ఆదిత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్, ఆగస్టు 15:** ఎల్బీనగర్‌లో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆఫ్ కామర్స్ ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ప్రిన్సిపాల్ ఆర్. నాగేంద్ర బాబు పతాకావిష్కరణ చేశారు.అనంతరం వందేమాతరం గీతాన్ని మరియు ప్రతిజ్ఞ, నేటిభారతం సామాజిక కవిత్వం, పాటలు,ఉపన్యాసం విద్యార్థులు ఆలపించారు.ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు మాట్లాడుతు విద్యార్థులకు దశ దిశ నిర్దేశం చేసి మార్చింగ్ చేసిన వాలంటీర్లకు ధ్రువపత్రాలను దేశభక్తి గీతలాను మరియు ఉపన్యాసాలు ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా జ్ఞాపిక బహుమతులు ధ్రువపత్రాలను అందజేసారు.ఈ కార్యక్రమానికి కౌషిక్ , గ్రీష్మా తన గానంతో అలరించడమే కాక వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో బాలగోని కృష్ణయ్య, అమర్‌నాథ్ మరియు సిబ్బంధి పాల్గొన్నారు.

## విధ్వంసం నుంచి వికాసం వైపు..

(1వ పేజీ తరువాయి)

మ హిళలకు రూ.60,487 కోట్ల రుణాలు అందించామని, వడ్డీలేని రుణాల కింద రూ.1,900 కోట్ల వడ్డీ రారుతీ విడుదల చేశామని ఆయన తెలిపారు. సన్నబియ్యం పథకాన్ని విప్లవాత్మక కార్యక్రమంగా సీఎం అభివర్ణించారు. ఎన్నో ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు భరో సా కల్పిస్తూ 15 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని.. 93 లక్షలకు పైగా కుటుంబాలు, దాదాపు 3.38 కోట్ల మంది ప్రజలను ప్రజా పంపిణీ వ్యవస్థ పరిధిలోకి తీసుకొచ్చామని తెలిపారు. ఇక.. ఇందిరమ్మ ఇళ్లు అంటే నాలుగు గోడలు, పైకప్పు మాత్రమే కాదని.. పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. ఈ పథకం తొలి దశలో భాగంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. రెండో విడతలో మరో 2.5 లక్షల కొత్త ఇళ్లను మంజూరు చేశామని, హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఖరీదైన నివాస ప్రాంతాల్లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.

## బోడుప్పల్‌లో నవోదయ యువజన సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**మేడిపల్లి /ఆగష్టు 15/వన్ నేషన్:** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్‌లో నవోదయ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యువత సంక్షేమం, స్థానిక అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ ఉత్సాహభరితంగా మాట్లాడారు. యువత సమాజంలో క్రియాశీలక పాత్ర పోషించాలని, సేవాభావంతో ముందుకు సాగుతూ స్థానిక అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

ఈ సంఘం నిర్వహణకు అనుభవజ్ఞులైన పలువురు ప్రముఖులను ముఖ్య సలహాదారులుగా ఎంపిక చేశారు. ముఖ్య సలహాదారులుగా ఎల్లగోని బాలరాజ్ గౌడ్, మంద సంజీవ రెడ్డి, దొంతి కృష్ణా రావు ముదిరాజ్, చంద్రగోని నరహరి గౌడ్, ఎనుగు లక్ష్మయ్య, ఎల్లగోని శ్రీ హరి గౌడ్ మరియు మన్నె ప్రభాకర్ రెడ్డి వ్యవహరించనున్నారు.

నూతన ప్రధాన కార్యవర్గం వివరాలు: అధ్యక్షులు: యెర్రగుడ్ల సత్యమూర్తి యాదవ్, ఉపాధ్యక్షులు: రాసాల రమేష్ యాదవ్, బోయిన నాగేశ్వర్ రావు, తోటకూర సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి: సామాల బాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు (జాయింట్ సెక్రటరీ): దొంతి భాస్కర్ రావు, దేవరకొండ శ్రీనివాస్ చారి, కోశాధికారి: యెరసాని వెంకటేష్ యాదవ్, ఉప కోశాధికారి: కీసర అరవింద్, సంఘటన కార్యదర్శులు (ఆర్గనైజర్లు): వల్లపు వెంకటేష్ యాదవ్, కె. శ్రీధర్, దేవరకొండ కళ్యాణ్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శులు: దేశెట్ల శ్రీనివాస్ యాదవ్, ఎల్లగోని శివ కుమార్. కార్యవర్గ సభ్యులు: ఈ సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలకు సహకరించేందుకు పలువురు యువకులను కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. సభ్యులుగా బోయిన సతీష్, దేవరకొండ అఖిల్ చారి, బోయిన అనుష్ కుమార్, రాసాల వేణు యాదవ్, మన్నె దేవేందర్ రెడ్డి, దేవరకొండ చందు, సి.హెచ్. సాయి, ఎం. అజయ్ మరియు దేవరకొండ విశాల్ చారి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఓం శ్రీ గురు హాస్పిటల్‌లో నూతన గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోష్ణ నారాణిచే నూతన వైద్య సేవలు



**నాగోల్; ఆగస్టు,15 (వన్ నేషన్):** నాగోల్ డివిజన్ పరిధిలోని కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీలో ఓం శ్రీ గురు హాస్పిటల్‌లో నూతనంగా గైనకాలజిస్ట్ వైద్య సేవలను ఈరోజు నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరిగింది.ఈ సందర్భంగా నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు.

హాస్పిటల్ యాజమాన్యం Dr. శాంతి స్వరూప్, ఐతీ. లలితా బల్ల, మరియు నూతన గైనకాలజిస్ట్ డాక్టర్. జ్యోష్ణ, నిర్వాహకులు రవీందర్ రెడ్డి వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చింతల అరుణ సురేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నూతనంగా గైనకాలజీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా మహిళలకు అవసరమైన గైనకాలజీ వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీతో పాటు నాగోల్ డివిజన్ పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఓం శ్రీ గురు హాస్పిటల్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు శ్రీనివాసు, మాధవ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, వినోద్ రెడ్డి, బద్దం బాలకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లింగోజిగూడ డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- దేశ అభివృద్ధిని కొనియాడి న నాయకులు...**




**హైదరాబాద్ /ఆగష్టు 15/వన్ నేషన్:** భారతదేశ స్వాతంత్ర్య దినో త్సవాన్ని పురస్కరించుకుని ఎల్బీనగర్ అసెంబ్లీ పరిధిలో ని లింగోజిగూడ డివిజన్, బ్యాంకు కాలనీ చౌరస్తాలో వేడు కలు అత్యంత ఘనం గా నిర్వహించ బడ్డాయి. ఈ వేడుకల్లో భాగంగా డివిజన్ భారతీయ జనతా పార్టీ (దీజీూ) అధ్యక్షులు గుండె కిరణ్ కుమార్ ముఖ్య అతిథి గా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్య సమర యో ధుల త్యాగాలను నాయకు లు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు రంగా రెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ భాస్కర రావు కనతాల మాట్లాడుతూ దేశ ప్రస్థానం మరియు పురోగతి ని సవివరంగా ప్రస్తావించారు. జమ్మూ కాశ్మీర్ వంటి ప్రాంతాలలో గతంలో జాతీయ జెండా ఆవిష్కరణ కు ఇబ్బందులు ఉండేవి కాగా, నేడు స్థానిక ప్రజల భాగ స్వామ్యంతో ఎంతో ఉత్సాహంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించుకునే పరిస్థితి రావడం దేశ ఐక్యతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని ఆత్మనిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి) దిశగా తీసుకెళ్లడంలో భాగంగా రక్షణ రంగంలో దేశీయ పరిజ్ఞానంతో ఆయుధాలు, వాహనాల తయారీ పెరుగు తోందని తెలిపారు. అదే విధంగా రైల్వే విద్యుద్దీకరణ మరియు నూతన సాంకేతిక రవాణా రంగాల్లో దేశం అద్భుతమైన ప్రగతిని సాధిస్తోందని ఆయన వివరించారు.ఈ కార్యక్ర మంలో విజయ భాస్కర్, శ్రీనివాసరావు, జగదీష్, రాములు గౌడ్, ధనరాజ్, కృష్ణంరాజు, శేషగిరి, రామ్ చందర్, ఇంద్రయ్య, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాల మధ్య ఈ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# మారుతీనగర్‌లో ఘనంగా శ్రీరామకృష్ణారెడ్డి ప్యూర్ గీ స్వీట్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం

**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 15 వన్ నేషన్:** నాణ్యత, స్వచ్ఛతకు ప్రాధాన్యమిస్తూ వినియోగదారులకు రుచికరమైన స్వీట్స్ అందిస్తాం: నిర్వాహకులు నాగేశ్వర్‌రెడ్డి. కొత్తపేట మారుతీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామకృష్ణారెడ్డి ప్యూర్ గీ స్వీట్స్ నూతన బ్రాంచ్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం షాపును ప్రారంభించి, వినియోగదారులకు స్వీట్స్ అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థలో నాణ్యత, స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. స్వచ్ఛమైన నెయ్యితో తయారు చేసిన రుచికరమైన స్వీట్స్‌ను వినియోగదారులకు అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వివిధ రకాల స్వీట్స్, మిఠాయిలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కొత్తపేట మారుతీనగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన స్వీట్స్ అందుబాటులోకి తీసుకు రావాలనే ఉద్దేశంతో నూతన బ్రాంచ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తమపై వినియోగదారులు చూపిస్తున్న ఆదరణ, నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే




రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని నాగేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, స్నేహితులు, వ్యాపార ప్రముఖులు, స్థానికులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా స్వీట్స్ రుచిచూసి నూతన బ్రాంచ్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# శ్రీ సరస్వతి ప్లే స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ జిల్లా /మేడిపల్లి /ఆగష్టు 15/వన్ నేషన్:** మేడిపల్లిలోని శ్రీ సరస్వతి ప్లే స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యం త వైభవంగా మరియు ఘనంగా నిర్వహించబడ్డా యి. ఈ వేడుకలకు బిల్డర్ సెల్ కన్వీనర్, భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా నాయకులు మరియు ఏ.ఏ.బి.ఎస్. (ఆబాదీూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు లు పాలకుర్తి శేషగిరిరావు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పాలకుర్తి శేషగిరిరావు మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన మహాను భావులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామంటే అది ఎందరో త్యాగశీలుల అమూల్యమైన ప్రాణత్యాగా ల ఫలితమేనని ఆయన కొనియాడారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకుంటూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థుల వేషధారణలు

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు దేశభక్తిని చాటే లా ప్రదర్శించిన వివిధ రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు ఝాన్సీ లక్ష్మీబా యి, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అలాగే భారతమాత వేషధారణలలో కనిపించి



అందరినీ ఎంతగానో ఆకట్టు కున్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరి ప్రశంసలు అందు కున్నాయి. పాఠశాల ప్రిన్సిప ల్ ఎ. సుబ్బలక్ష్మి మాట్లాడు తూ, స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో పాఠ శాల డైరెక్టర్లు బసవరాజు, బాలకృష్ణారావు, ఉపాధ్యా యులు స్వప్న శ్రీ, సుమత్ర, శైలజ, మనుత, శృతి, శ్యామల తదితరులతో పాటు విద్యార్థుల తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి నినా దాల మధ్య ఈ వేడుకలు దిగ్విజయంగా ముగిశాయి.

# అమాని అపార్ట్‌మెంట్స్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15 (వన్‌నేషన్):** అమాని అపార్ట్‌మెంట్స్ నివాసితులు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తి, ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖలో సేవలందిస్తున్న శ్రీ ప్రభాకర్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అపార్ట్‌మెంట్ వాసులు, కుటుంబ సభ్యులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.




నగరంలో వైద్య సేవలు అందిస్తున్న శ్రీమతి శోభారాణి గారి నాయకత్వంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఆమె ప్రస్తుతం అపార్ట్‌మెంట్ సొసైటీ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఆమె చొరవ, నాయకత్వంతో వేడుకలు విజయవంతంగా జరిగాయి.

"దేశం ముందు.. దేశమే ముఖ్యం" అనే స్ఫూర్తితో ఎల్లప్పుడూ ముందుకు సాగే శోభారాణి గారు, "దేశభక్తి నా రక్తంలోనే ఉంది" అని తరచూ చెబుతుంటారు. సమాజం పట్ల, దేశం పట్ల ఆమెకున్న సేవాభావం మరియు దేశభక్తిని అపార్ట్‌మెంట్ వాసులు అభినందించారు.

వేడుకల ముగింపులో దేశ ఐక్యత, సేవాభావం, దేశభక్తి విలువలను మరింత బలోపేతం చేయాలని నివాసితులు ప్రతిజ్ఞ చేశారు.

# రామన్నపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ

## ముఖ్యఅతిథిగా రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మొలుగూరి రవి

**రామన్నపేట ఆగస్టు 15 (వన్ నేషన్):** యాదాద్రి భువనగిరి, జిల్లా రామన్నపేట 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రామన్నపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. యూనియన్





అధ్యక్షులు శ్యామల నాగరాజు బృందం సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మొలుగూరి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్‌లోని రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి అందిస్తున్న వైద్యం, హాస్పిటల్‌లో పెడుతున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న రామన్నపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు, సభ్యుల బృందాన్ని సీఐ అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండలం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు శ్యామల నాగరాజు సాక్షి డిజిటల్ న్యూస్, ఉపాధ్యక్షుడు కర్నె విజయ్ తొలి వెలుగు, ప్రధాన కార్యదర్శి భూతం శ్రీకాంత్ వన్ నేషన్, సభ్యులు మహ్మద్ రిజ్వాన్ వార్త వేదిక సూర్య, రామన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు, హాస్పటల్ నర్సింగ్ సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే వంటి యుద్ధ కళలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

## - జివిఆర్.కరాటే అకాడమీ విద్యార్థుల కరాటే విన్యా సాలు.. - అభినందించిన జైళ్ల శాఖ డిజిపి. డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్

**హైదరాబాద్ / ఆగస్టు 15 /వన్ నేషన్ :** స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కరెక్షన్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జివిఆర్.కరాటే అకాడమీ విద్యార్థులు అద్భుతమైన కరాటే ప్రదర్శనను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కరాటే విన్యాసాలు, ఆత్మరక్షణ నైపుణ్యాలు క్రమశిక్షణతో కూడిన ప్రదర్శన కార్యక్రమా నికి హాజరైన వారిని విశేషం గా ఆకట్టుకుంది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా



జైళ్ళశాఖ డిజిపి. డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ హాజ రై జివిఆర్. కరాటే అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలను వీక్షిం చి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ మాట్లాడు తూ కరాటే వంటి యుద్ధ కళలు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని, మనోధైర్యాన్ని పెంపొందించడంతోపాటు శారీరక దృఢత్వం, క్రమ శిక్షణ ఆత్మరక్షణ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని అన్నా రు. విద్యార్థులు క్రమం తప్ప కుండా శిక్షణ తీసుకుంటూ ఇలాంటి ప్రతిభను ప్రదర్శిం చడం అభినందనీయమని పేర్కొన్నారు. అకాడమీ విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ మార్గదర్శకత్వాన్ని ఆమె ప్రశంసించారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణతో కూడిన కవాతు, అలాగే జివిఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన కరాటే విన్యా సాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం లో జైళ్ళశాఖ ఐజి రాజేష్, జైళ్ళశాఖఐజి. మురళీబాబు, డిఐజి. సంపత్, చంచల్ గూడ జైలు సూపరింటెండెం ట్ శివకుమార్ గౌడ్, చర్లపల్లి జైలు సూపరింటెండెంట్ ప్రమోద్, పిఎసి. చర్లపల్లి సూపరింటెండెంట్ భరత్, ఎస్.పి.డబ్ల్యూ. హైద్రాబాద్ వెంకట లక్ష్మి, జైల్ అకాడమీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, జీవిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాలనీలో ఈనెల 16న ఘనంగా బోనాల జాతర

## విజయవంతం చేయాలని కాలనీ అధ్యక్షులు కొల్లూరు శ్రీహరి పిలుపు

**చైతన్యపురి/వన్ నేషన్:** చైతన్యపురి డివిజన్ పరిధి మున్సిపల్ కాలనీలోని శ్రీ మహంకాళి టెంపుల్ ఆధ్వర్యంలో ఈనెల 16 వ తేదీ ఆదివారం నాడు బోనాల జాతర ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 40 ఏళ్ల నుండి ఇక్కడ బోనాలు నిర్వహిస్తున్నామని కానీ ఐదేళ్ల నుండి మాత్రం ఎంతో ఘనంగా బోనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బోనాల



జాతరకు అతిరథ మహారథులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు. సోమవారం నాడు ఘటాల తొట్టెల ఊరేగింపు కార్యక్రమం పోతురాజుల విన్యాసాలతో, డప్పు వాయిద్యాలతో నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. కావున భక్తులు, కాలనీవాసులు, పెద్ద ఎత్తున పాల్గొని ఈ బోనాల జాతరను దిగ్విజయంగా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కొల్లూరు శ్రీహరి, పరశురాం, మోహన్, చిత్రం పురుషోత్తం, అర్జున్ సింగ్, సుధాకర్ ,మాధవరావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.